RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 15 గురువారం సంపుటి : 28 సంచిక : 195



2లో

## నూర్ బాషా దూదేకుల సమస్యలు పరిష్కరించాలి

- మంత్రి ఫరూక్ ను సన్మానించిన రాష్ట్ర దూదేకుల సంఘం నాయకులు పెద్ద మస్తాన్

## ఒంగోలు వైసీపీకి భారీ షాక్

### - కార్పోరేటర్ల మూకుమ్మడి రాజీనామాలు



అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగష్టు 14) : జిల్లా కేంద్రం ఒంగోలులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నగర మేయర్ సహా కార్పొరేటర్లందరూ వైఎస్సార్సీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో వారు పార్టీలో చేరి టిడిపి కండువాలు కప్పుకున్నారు. దీంతో ఒంగోలు మేయర్ పదవి తెలుగు దేశం పార్టీ వశం అయింది. ఒంగోలు మేయరు గా ఉన్న గంగాడ సుజాత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలకమైన నేతగా 2లో

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

- 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగష్టు 14) : పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15 న ఘనంగా జరిగే 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రత,బందోబస్తు పోలీసుల కవాతు రిహార్సల్స్ ను జిల్లా ఎస్పీ దామోదర్ పరిశీలించారు.

2లో


## ఘనంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీ



- ర్యాలీ ప్రారంభించిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

2లో

# తర్లుపాడు పంచాయతీ నిధులు గోల్ మాల్



### ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్యదర్శి

అగ్ని న్యూస్,తర్లుపాడు(ఆగస్టు 14): మండల కేంద్రమైన తర్లుపాడు పంచాయతీ నిధులు యదేచ్ఛగా గోల్మాల్ అవుతున్నప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. గత ఎనిమిది నెలల నుంచి ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా 25 లక్షల రూపాయల మేర నిధులను పంచాయతీ నుండి డ్రా చేశారు. ఎక్కువగా బ్లీచింగ్ పౌడర్ పారిశుద్ధ్యం, బోర్లు మరమ్మత్తులు, సచివాలయం మెయింటినెన్స్. చెత్త ట్రాక్టర్ డీజిల్, డంపింగ్ యార్డ్ అభివృద్ధి కొరకంటూ నిధులు డ్రా చేశారు. ఈ నెల మూడున ఎలాంటి బిల్లు లేకుండా మండల స్థాయి అధికారులకు కూడా తెలియకుండా నాలుగు లక్షల పదహారు వేల రూపాయలను కార్యదర్శి సర్పంచ్ సొంత అకౌంట్లోకి నిధులను వేసుకున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారము సర్పంచ్, కార్యదర్శి సొంత అకౌంట్లోకి డబ్బులు వేసుకోకూడదు నిబంధన ఉన్నప్పటికీ ఈ నిబంధనలన్నిటినీ ప్రక్కన పెట్టి నిధులు డ్రా చేసుకున్నారు. చెత్త ట్రాక్టరు డీజల్ కొరకు 264000 డ్రా చేశారు.ఆ ట్రాక్టర్ కు అసలు డ్రైవరే లేడు. చుట్టం చూపుగా ఎప్పుడో ఒకరోజు ఒక ట్రిప్పు చెత్తను తరలిస్తారు. సైడ్ కాలువలు తీసిన దాఖలాలు లేవు. కానీ 2,80,000 డ్రా చేశారు. కేవలం సచివాలయం మెయింటినెన్స్ కొరకు 1,95,000, బోర్ల మరమ్మత్తులు. మోటర్లు బిగించినందుకు సుమారు 7 లక్షల రూపాయల మేరకు నిధులు డ్రా చేశారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పంచాయతీ కార్యదర్శి అక్రమాలు రోజుకొకటి వెలుగులోకి వస్తున్నాయి. ఇదేమిటని ఎవరైనా ప్రజలుపంచాయతీ కార్యదర్శిని ప్రశ్నిస్తే, నేను దళిత నాయకుడిని మీ పైన కేసులు బనాయిస్తా నంటూ బెదిరింపులకు గురి చేస్తాడు. గత రెండు నెలల క్రితం ఒక విలేకరీ పంచాయతీ నిధులు సమాచారం అడిగితే అతనిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాడు. పంచాయతీ రికార్డులు కనిపించడం లేదని వీఆర్వో భాస్కర్ రెడ్డి పై కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. 2లో

## నూర్ బాషా దూదేకుల సమస్యలు పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, తర్లుపాడు (ఆగష్టు 14) :రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నూర్ బాషా దూదేకుల సామాజిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఏపీ నూర్ బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు, కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ కోరారు.ఈ మేరకు రాష్ట్ర మైనారిటీ శాఖా మంత్రి షేక్ ఫరూక్ ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, వినతిపత్రం అందించారు. నూర్ భాషా దూదేకుల సామాజిక వర్గీయులను ఇండియన్ హిందూ దూదేకులుగా కాకుండా, ఇండియన్ ఇస్లాం దూదేకులుగా శాశ్వత జీవో విడుదల చేయాలని కోరారు. 20 లక్షలకు పైగా జనాభా కలిగిన దూదేకులకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. దూదేకుల సమస్యలు విన్న మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఒంగోలు వైసీపీకి భారీ షాక్

మొదటి పేజీ తరువాయి

రాణించారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరురాలిగా గుర్తింపు పొందిన ఆమె, ఇప్పుడు ఏకపక్షంగా తన కార్పోరేటర్ల తో సహా టిడిపిలో చేరడం రాజకీయంగా సంచలనం రేపింది. మాజీ మంత్రి బాలినేని కి ఇది పెద్దషాక్ గానే పరిగణించాలి. మేయర్ సుజాత తో పాటు 17 మంది కార్పొరేటర్లు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. నాయుడు పాలెంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పని అయిపోయిందని, వైసీపీలో ఉంటే ప్రజలకు న్యాయం చేయలేమని తెలిపారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీ

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 14): మార్కాపురం పట్టణంలో బుధవారం సాయంత్రం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ర్యాలీని ప్రారంభించారు. తహశీల్దార్ కార్యాలయం నుండి ఈ ర్యాలీ ప్రారంభమైంది.ఈ సందర్భంగా రాహుల్ మీనా మాట్లాడుతూదేశం మొత్తం అమృత మహోత్సవం జరుపుకుంటుందని, ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఇండ్లపై ఎగరవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర ఫలాలు అనుభవిస్తున్న మనం స్వాతంత్రం కోసం పోరాడి అసువులు బాసిన త్యాగుల జీవితాలను గుర్తు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్ కిరణ్, తహసిల్దార్ చిరంజీవి, సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్ఐ అబ్దుల్ రెహమాన్, మహిళా సమాఖ్య సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

మొదటి పేజీ తరువాయి

ఏఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్ పెరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. రిహార్సల్స్ లో భాగంగా ముందుగా సిబ్బంది నుండి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకంఎగుర వేశారు. అనంతరం కవాతు పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్ ప్రదర్శన పరిశీలించి, కవాతు ను నిర్వహించడంలో కొన్ని మెళుకువలు సూచించారు.

## తర్లుపాడు పంచాయతీ నిధులు గోల్ మాల్

మొదటి పేజీ తరువాయి

గత మూడు సంవత్సరాల నుంచి ఈ పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావుచేసిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపితే, ఎన్ని లక్షల మేర గోల్మాల్ జరిగిందో తేటతెల్లం కానుంది. తర్లుపాడులో పారిశుద్యం పడకేసినప్పటికీ పారిశుధ్య పనులు చేస్తున్నట్లు ఎక్కువ నిధులు గోల్మాల్ చేయడం గమనార్హం. తర్లుపాడు ప్రతి వీధిలో లైట్లు వేసినట్లు 1,31,000 రూపాయలను డ్రా చేశాడు. కానీ ఏ వీధిలో చూసినా అంధకారమే దర్శనమిస్తుంది. మండలంలో పంచాయతీ కార్యదర్శులు చేసే అవకతవకలను అరికట్టాల్సినఈవో పీ ఆర్ డి బాలకృష్ణ, 2 శాతం తీసుకొని సంతకాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు చేపట్టవలసిందిగా గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఎంపీడీఓ వివరణ

నిధులు డ్రా చేసింది వాస్తవమేతర్లుపాడు పంచాయితీలో నిధులు ఎలాంటి బిల్లులు లేకుండా మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఈ నెల ఒకటవ తేదీన 4 లక్షల 15 వేల రూపాయలు డ్రా చేసిన మాట నిజమేనని ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. ఇప్పటికే ఈఓపిఆర్డీ బాలకృష్ణ ఉన్నతాధికారులకు అవకతవకలపై నివేదిక పంపించినట్లు ఎంపీడీఓ తెలిపారు.



## ప్రైవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులకూ అవార్డులు ఇవ్వాలి

- పి టి ఎల్ యు నియోజకవర్గ కన్వీనర్ గుమ్మా రాజయ్య

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగష్టు 14) : ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వాలని ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ (పి టి ఎల్ యు ) యర్రగొండపాలెం నియోజకవర్గ కన్వీనర్ గుమ్మా రాజయ్య బుధవారం నాడు ఒక ప్రకటన లో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థ లో అక్షరాస్యతలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రవేట్ ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఉండటంతోనే ఆంధ్రప్రదేశ్ లో విద్యావ్యవస్థలో సమూల మార్పులు వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్య మంత్రి, విద్యా శాఖా మంత్రి,విద్యా శాఖ కమీషనర్, అన్నీ స్థాయిల విద్యా శాఖ అధికారులు జోక్యం చేసుకుని ప్రైవేట్ పాఠశాలల సిబ్బంది కృషిని గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వాలని కోరారు.

## పేదల గూడు అంట ఇది!



అగ్ని న్యూస్, రాచర్ల(ఆగష్టు 14) : ఈ ఇళ్ళు రాచర్ల మండలంలోని రాచర్ల గ్రామములో జగన్ అన్న కాలనీలో అత్యంత పేద కుటుంబం వారు నిర్మించు కుంటున్న గృహం. రాచర్ల మండలంలోనే అత్యంత పేద కుటుంబం ఇళ్ళు. అత్యంత పేద కుటుంబం కోసం ఈ ఇళ్ళు మంజూరు చేసిన అధికార పార్టీ నాయకులు ఎవరో? జగనన్న కాలనీలో ఇలాంటి పేద కుటుంబాలు యింకా ఎన్ని ఉన్నాయో, రాచర్ల సచివాలయం లో పని చేసే ఇంజినీర్ అసిస్టెంట్ కు జియో ట్యాగ్ చేసే టపుడు వివిధ దశల్లో ఫొటోలు తీసే తప్పుడు ఇవేమి తన సెల్ ఫోన్ లో రాలేదా? ఏమండి వర్క్ ఇన్స్పెక్టర్ ఏ ఈ లు తమరు ఈ ఇంటి దర్శనం చేయలేదా? లేక కనిపించలేదా? ఈ ఇంటికి ఎంత రుసుము పాట పాడినారు. కింది నుండి పై వరకు వాటాలు ముట్టినాయా?కాలువ పల్లి సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ మీరు కూడా స్థలం దగ్గర నుండి ఇళ్ళు నిర్మించుకొనే వరకు వివిధ దశల్లో ఫోటో జియో ట్యాగ్ సరిగా తీశారా లేదా? వీఆర్వో చెప్పినట్లు చేశారా? ఏంటి మీకు జీతాలు వీఆర్వో ఇస్తున్నాడని వినికిడి నిజమేనా? ఒక్కో ఇంటికి మినిమం 20000 వేల రూపాయలు ఇస్తేనే బిల్లులు పెడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చే 1,80,000 రూపాయలల్లో మీకు 20,000 తగల పెడితే వారికి మిగిలేది ఎంత?

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## జాతీయ జెండాలు పంపిణీ చేసిన బీజేపీ నేత గుమ్మా రాముడు



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగష్టు 14) : దేశభక్తితో ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటి మీద జెండా ఎగరేయాలన్న భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో గిద్దలూరు మండలంలోని దిగువమెట్ట తండాలో బుధవారం ఉదయం గిద్దలూరు తాలూకా బి జే పి కో కన్వీనర్ గుమ్మ రాముడు ఇంటింటికి వెళ్లి జండా లు అందజేశారు. అలాగే ఆగస్టు 15వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రతి ఇంటి మీద జెండా ఎగరేయాలని వారందరి కి కూడా సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విక్రమ్, దిగువమెట్ట చెంచు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల అక్రమ తొలగింపులు మానుకోవాలి




అగ్ని న్యూస్, మార్కాపురం(ఆగష్టు 14): ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మూడవ రోజు కార్మికులు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేయం రఫీ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను అక్రమంగా తొలగించడాన్ని ఆయన వ్యతిరేకించారు. కార్మికులు రాజకీయాలకు అతీతంగా మార్కాపురం మున్సిపల్ కార్యాలయంలో గత 20 సంవత్సరాలుగా మున్సిపల్ పట్టణంలో తమ విధులు నిర్వహించడంలో అనేక మంది అధికారులు మెప్పు పొందారని, కార్మికులను ఎటువంటి కారణం లేకుండా కమిషనర్ ఏకపక్షంగా కొంతమందిని డ్యూటీలకు మానుకోమని చెప్పటాన్ని ఆయన వ్యతిరేకించారు. కార్మిక చట్టాలను అమలు చేయవలసిన అధికారులు అందుకు విరుద్ధంగా ఎటువంటి కారణాలు లేకుండా ఏకపక్షంతో కార్మికులను తొలగించడాన్ని ఆయన వ్యతిరేకించారు. కార్మికుల పట్ల కమిషనర్ వైఖరిని ఆయన ఖండించారు. ఆయన వైఖరి మార్చుకొని తొలగించిన కార్మికులను వెంటనే విధులు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే కార్మికులంతా ఐక్యంగా మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య యూనియన్ అధ్యక్షులు కే సుబ్బరాయుడు, జి హరి , పి శ్రీను , ఆరేపల్లి రమణ, నాసరయ్య, ఎస్.కె ఇమాంసా, సలాం ఖాన్, అల్లూరయ్య, గురునాథం, ఎస్ కే యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## వ్యర్థాలు, పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించాలి




- ఎంపీడీవో తోట చందన

అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 14) : మండల పరిషత్ కార్యాలయంలో యం పి డి ఓ తోట చందన ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం తో ముగిసింది. ఎంపిడిఓ చందన మాట్లాడుతూ ఏ పి ఎస్ ఐ ఆర్ డి మార్గదర్శకాల ప్రకారం శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. పంచాయతీల విధులు, ఏపీ పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనలను కార్యక్రమంలో వివరించారు. శిక్షణా కార్యక్రమంలో పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, దీనికి సంబంధించి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్‌లో క్షేత్ర సందర్శన నిర్వహించామనీ చందన తెలిపారు. వ్యర్థాలను (పొడి, తడి చెత్త) వేరు చేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను మంచి స్థితిలో ఉంచాలని ఎంపీడీవో సూచించారు. కాంపౌండ్‌లోని సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండేలా షెడ్‌పై సరైన నిఘా ఉండాలని ఎంపీడీవో పేర్కొన్నారు. అదే విధంగా ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి కేంద్రీకరించాలని ఇది గ్రామ పంచాయతి ఆదాయానికి తద్వారా గ్రామ అభివృద్ధికి సహాయపడుతుందని పేర్కొన్నారు. వీధి దీపాల గురించిన అంశం సందర్భంగా ఆటోమేటిక్ ఆన్, ఆఫ్ సిస్టమ్, మూడవ వైర్ తీసుకోవడంపై దృష్టి పెట్టాలని ఎంపీడీవో సూచించారు.

## ఖైదీలకు ఉచిత బెయిల్ కు అవకాశం ఉంది



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగష్టు 14): స్థానిక సబ్ జైల్‌ను బుధవారం సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ ఒంగోలు కే.శ్యాంబాబు సందర్శించారు. విచారణ ఖైదీలను వారి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి బెయిల్ దరఖాస్తు చేసుకొనే హక్కు ఉందని, సబ్ జైల్లో వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేని వారికి, వారి కేసులను వాదించటానికై ఉచితముగా న్యాయవాదిని పొందవచ్చుని సూచించారు. ఇందుకు సంబంధిత మండల లీగల్ సర్వీసెస్ కమిటీకి అర్జీ సమర్పించుకోవాలని తెలియజేశారు. న్యాయమూర్తులు గాని లీగల్ ఎయిడ్ న్యాయవాది గాని సబ్ జైల్ ను సందర్శించి నప్పుడు వారికి తమ సమస్యలను తెలుపుకోవచ్చుని తెలియజేశారు. సందర్శన సమయంలో 14 మంది మగ విచారణ ఖైదీలు, నలుగురు ఆడ విచారణ ఖైదీలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిండెంట్ యఋ. లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సిహెచ్.పోలయ్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధన రావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## ఆజాదీ కా అమృత్ మహొత్సవ్ లో భాగంగా హర్ ఘర్ తిరంగా




**- స్టెప్,జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్ధులతో భారి ర్యాలీ**

**- విశ్వనాధపురం సెంటర్ లో మానవహారం**

అగ్ని న్యూస్,పొదిలి(ఆగష్టు 14): ఆజాది కా అమృత్ మహొత్సవంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు స్టెప్, జిల్లా యువజన సంక్షేమ శాఖ హిందుస్థాన్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అసిస్టెంట్ కమిషనర్ షేక్ రజిఖ్ ఆధ్వర్యంలో బుధవారం పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్ధులతో భారి ర్యాలీ,మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతు హర్ ఘర్ తిరంగా ను ప్రతి ఒక్కరు పండుగ వాతవారణం లో చేసుకొవాలని, స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుని వారి త్యాగాలను గుర్తు చేసుకొవాలని వారు కొరారు. ఈ సందర్బంగా స్దానిక విశ్వనాదపురం సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి అనంతరం విద్యార్ధులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అసిస్టెంట్ కమిషనర్ షేక్ రజిఖ్, ఎం.వి.ఎస్ లొకేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ తారావాణి,ఎ.మాధవచారి పాల్గొన్నారు.

## ఎస్ఐ వేముల సుధాకర్ ఆధ్వర్యంలో

# వాహనాల తనిఖీ



అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగష్టు 14): మండల కేంద్రమైన తర్లుపాడు బస్టాండ్ సెంటర్ లో ఎస్ ఐ వేముల సుధాకర్ వాహన తనిఖీ నిర్వహించారు. వాహన ధ్రువపత్రాలు లేకపోయిన, నెంబర్ ప్లేట్ లేకపోయిన, లైసెన్స్ లేకపోయిన సీజ్ చేసి పోలీస్ స్టేషన్ లో పెట్టారు. ఈ కార్యక్రమం లో ఎఎస్ ఐ రామకృష్ణారెడ్డి, కానిస్టేబుల్ స్పర్జాన్ రాజ్, జనార్దన్, జగదీష్ పాల్గొన్నారు.

## దీక్షా యువజన సేవా సంస్థ లోగోను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్






అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 14): సామాజిక సేవా మరియు యువత ను భాగస్వామ్యం తో అవగాహన కార్యక్రమాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు నూతనంగా స్థాపించిన దీక్షా యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ లోగోను సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, సాధన కళాశాల ప్రధానాచార్యులు కప్పగంతుల మధు సూదన్, బాలుర పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు బుధవారం ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రాహుల్ మీనా గతం నుంచి చేసిన పలు అవగాహన, స్వచ్ఛంధ కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకొని దీక్ష సంస్థ అధ్యక్షులు శ్రీధర సాయి సుబ్బారావును అభినందించారు. మరిన్ని కార్యక్రమాలు చేయాలనీ వారు కూడా కార్యక్రమాల నిర్వహణ కొరకు సంప్రదించి యువత ఉత్తేజ పరిచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా గతంలో జిల్లా స్థాయిలో ఎన్ వై కే సంస్థ నుంచి ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు గాను ఉత్తమ నేషనల్ యూత్ వాలంటీర్ అవార్డు ప్రకాశం జిల్లా తరపున తీసుకోవడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దారవీడులో ఘనంగా హర్ ఘర్ తిరంగా



**- భారీ పతాకాన్ని ప్రారంభించిన ఎంపీడీవో, ఎంపీపీ**

అగ్నిన్యూస్, పెద్దారవీడు(ఆగస్టు 14): మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు ఆజాది కా అమృత్ మహొత్సవ్ లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఎంపీడీవో రాజు కుమార్ ఆధ్వర్యంలో విద్యార్ధులతో భారి ర్యాలీనీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, టిడిపి మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసులు రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు, ఎంఈఓ 2. సుబ్రహ్మణ్యం వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ లు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, ఇండ్ల రామకృష్ణారెడ్డి ఎంపీటీసీలు ఎంపీటీసీలు గొట్టం వేణు గోపాల్ రెడ్డి, మూడమంచు రాజారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజుకుమార్ మాట్లాడుతు హర్ ఘర్ తిరంగా ను ప్రతి ఒక్కరు పండుగ వాతవారణంలో చేసుకొవాలని, స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోని వారి త్యాగులను గుర్తు చేసుకొవాలని కొరారు. ఈ సందర్బంగా స్దానిక సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి అనంతరం విద్యార్దులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రతి ఇంటి పై మువ్వన్నెల జెండా ఎగరాలి



అగ్ని న్యూస్,పెద్దదోర్నాల(ఆగస్ట్ 14):జాతీయ జెండాను ప్రతి ఇంటి పైన జెండా ఎగరవేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సురవరం వీరారెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా బిజెపి అధ్యక్షులు పీవీ శివారెడ్డి సూచనల మేరకు బుధవారం మండలంలోని రామ చంద్ర కోట గ్రామం లోజాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సురవరం వీరా రెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండాను ప్రతి ఇంటి పైన జెండాను ఎగరేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెన్న లక్ష్మిరెడ్డి, కిషన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబటి అల్లురిరెడ్డి,బిజెపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు .


## జడ్పీ పాఠశాలలో ఘనంగా
# హర్ ఘర్ తిరంగా ర్యాలీ



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు14): 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పి వి కృష్ణారావు,బొంతల కృష్ణ, ఏ సుబ్బారావు, పాదర్తి ఆంజనేయులు, గోళ్ళ సురేంద్ర, ఎం వాసవి ప్రియ, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, ఎం రామకృష్ణ, ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ సేవలకు గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి స్వాతంత్ర దినోత్సవ అవార్డు




అగ్ని న్యూస్, గిద్దలూరు(ఆగష్టు 14): జిల్లా స్థాయిలో ప్రాంతీయ ఆసుపత్రికి గిద్దలూరు కు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ సేవల నిర్వహణలో వరుసగా రెండో సంవత్సరం జిల్లాస్థాయి అత్యుత్తమ ఆసుపత్రిగా ఎంపిక అయింది. ఈ ఆసుపత్రిలో సేవలను నిర్వహించిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు కి కలెక్టర్ చేతుల మీదుగా ఒంగోలులో నిర్వహించు జిల్లా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో అవార్డును స్వీకరించడానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పలువురు పురప్రముఖులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు కి అభినందనలు తెలియజేశారు.



# దోమల నివారణకు చర్యలు

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (ఆగస్టు14) :పెద్దదోర్నాల లోని స్థానిక బీసీ కాలనీలో యాంటీ లార్వా కార్యక్రమంలో భాగంగా వైద్య సబ్ యూనిట్ అధికారి సిహెచ్ రమేష్, మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ నీటి నిలువ ఉన్న తొట్లను, డ్రమ్ములను ఖాళీ చేశారు. అనంతరం నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఏబేట్ ద్రావణాన్ని పిచ్చి కారి చేశారు. స్థానిక ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది తెలియ చేశారు. ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఉన్నట్లయితే దోమలు వ్యాపించి అనేక జబ్బులకు కారణం అవుతాయని తెలియజేశారు. ఫ్రైడే డ్రై డే పాటించాలని తెలియజేశారు. తద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధులను అరికట్టేందుకు వీలుంటుందని మరి ముఖ్యంగా మలేరియాను, డెంగ్యూను నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం బీసీ కాలనీ మహిళలకు, పిల్లలకు, పెద్దలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అంగన్వాడి కేంద్రం సెంటర్ కోడ్ 412 సందర్శించి ఆహార పదార్థాలను, నీటిని పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్త పి, మల్లేశ్వరి దేవికి తగు సూచనలు, సలహాలు వైద్య సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిహెచ్ రమేష్,మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్, ఏఎన్ఎం పద్మావతి, ఆశా వర్కర్లు సుకన్య, రాణి, అంగన్వాడి టీచర్ మల్లేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు మరియు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి



## - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగష్టు 14):ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్దీకరణ దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా వాహనదారుల ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా చూడటమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఒంగోలు నగర పరిధిలో పలు ప్రధాన ఏరియాలలో,ముఖ్య కూడళ్ల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది బుధవారం ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్ జరుగుతున్న సమయంలో జిల్లా ఎస్పీ కొత్తపట్నం బస్టాండ్ సెంటర్, చర్చి సెంటర్ ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి ఎన్‌ఫోర్స్‌మెంట్ తీరును ప్రత్యేక్షంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేసారు. 60 అడుగుల రోడ్డు వద్ద ప్రజలతో నేరుగా మాట్లాడి ట్రాఫిక్ సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ క్రమబద్దీకరణ, ఉల్లంఘనలు, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన, స్వాతంత్య దినోత్సవ వేడుకల భద్రతా దృష్ట్యా ఒంగోలు పట్టణంలో సుమారు 350 మంది పోలీసు సిబ్బంది (ముగ్గురు అడిషనల్ ఎస్పీలు, ముగ్గురు డిఎస్పీలు, 10 మంది సీఐలు, 30 మంది ఎస్సైలు మరియు సిబ్బంది) తో 2 షిఫ్టులలో సరైన లైసెన్స్,రిజిస్ట్రేషన్, పత్రాలు లేనివి 300 ద్విచక్రవాహనాలను తనిఖీలు చేసారు. మాడిఫైడ్ సైలెన్సర్లు వాడుతున్న150 బైక్స్ సీజ్ చేశామని తెలిపారు. ఇన్సూరెన్సు, నంబర్ ప్లేట్లు లేని/ ఇర్రెగ్యులర్ నంబర్ ప్లేట్లు ఉన్న 100 బైకులు స్వాధీనంలో ఉన్నాయని వాటికి సరైన పత్రాలు చూపిస్తే రిలీజ్ చేస్తామని తెలిపారు ఇలాంటి డ్రైవ్స్ తరచూ నిర్వహిస్తామని, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలు, ఓవర్ స్పీడ్ గా వెళ్తున్న మాడిఫైడ్ సైలెన్సర్‌లు ఉన్న ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ ఇతర ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్లు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండేలా చూచుకోవాల్సిన బాధ్యత వాహనదారులపైన ఉందన్నారు. భయంకరమైన సౌండ్స్ వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్‌లు, సైరన్స్ అమర్చి ఇతర వాహనదారులు, మహిళలు, చిన్న పిల్లలకు భయాందోళనలు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో నగరంలోని ఆటో డ్రైవర్స్, ఆర్టీసీ, వాహనదారులు మరియు ప్రజలతో సమావేశం నిర్వహిస్తామని, నగరంలో ఎలాంటి అంతరాయం లేని ట్రాఫిక్ వాతావరణం కల్పించేలా ప్రణాళికబద్ద చర్యలు తీసుకుంటామని, దానికి అందరూ సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట ఆడిషన్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ట్రాఫిక్ సీఐ వై. పాండురంగారావు, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు










# గ్రామాలలో పారిశుద్ధ్యం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి



## - ఎంపీడీవో టీ పార్వతి

అగ్ని న్యూస్,బేస్తవారిపేట(ఆగష్టు 14): గ్రామాలలో పారిశుధ్యం సక్రమంగా ఉండేలా చూడాలని సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో పార్వతి సూచించారు. బుధవారం మూడవ రోజు శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పారిశుధ్యం, పరిశుభ్రత, పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. వీధి దీపాలు,పారిశుధ్యం, వ్యర్థ పదార్థాల నిర్వహణ గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈవో ఆర్ డి రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)